

నేడు జగనన్న సురక్ష శిబిరాలు

హాజరుకానున్న మంత్రి జోగి రమేష్

పెడన: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష శిబిరాలు శనివారం ప్రారంభమవుతాయి. శనివారం ఉదయం వార్డు, గ్రామ సచివాలయాల వద్ద నిర్వహించనున్న శిబిరాలకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ హాజరవుతారని మంత్రి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఉదయం 9 గంటలకు పెడన మండలం బల్లిపర్రు సచివాలయం, 10 గంటలకు బంటుమిల్లి మండలం ముంజులూరు సచివాలయం , 11 గంటలకు అర్తమూరులో జరిగే శిబిరాలకు మంత్రి హాజరవుతారు. మధ్యాహ్నం రెండు గంటలకు కృత్తివెన్ను మండలం చినపాండ్రాక-1 సచివాలయంలోను, మూడు గంటలకు పెడన పట్టణంలోని ఒకటో సచివాలయం వద్ద జరుగనున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి కార్యాలయం వివరించింది.

క్షీరబంధు చెక్కు అందజేత



కృత్తివెన్ను: గాంధీనగరం పాల సొసైటీ సభ్యుడు జన్యావుల తులసీరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. క్షీరబంధు పథకం కింద రూ. 50 వేల చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు గుడ్లవల్లేరు చిల్లింగ్ సెంటర్ మేనేజర్ తోట సత్యనారాయణ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు జె. రామాంజనేయులు, సూపర్‌వైజర్ సీహెచ్ వరప్రసాద్, సంఘ డైరెక్టర్లు పి. నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి పెడన మహిళా మార్ట్



పెడన: పెడనలో స్వయం సహాయక సంఘాల ద్వారా ఏర్పాటు చేయనున్న మహిళా మార్ట్ త్వరలో అందుబాటులోకి వస్తుందని వెలుగు ఏపీ కనకారావు అన్నారు. పెడన బస్టాండ్ సమీపంలోని మహిళా మార్ట్ దుకాణాన్ని తీర్చిదిద్దడంతో పాటు స్టాల్స్‌ను ఏర్పాటు చేసిన వాటిని వివిధ కంపెనీల ప్రతినిధులకు ఏపీ కనకారావు శుక్రవారం సాయంత్రం చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, వస్తువులు మార్కెట్ ధరల కంటే తక్కువకు మహిళా మార్ట్‌లో లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏపీఎం శ్రీదేవి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.









కుల దూషణ, దాడి కేసులో భర్తకు జైలు

చిలకలపూడి(మచిలీపట్నం): కులం పేరుతో దూషించడంతో పాటు దాడి చేసిన కేసులో భర్తకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ. నరసింహమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. సేకరించిన వివరాల ప్రకారం.. మచిలీపట్నం ఇనుగుదురుపేటకు చెందిన తోట వాణి చిల్లరకొట్టు నిర్వహిస్తోంది. తన భార్యతో చిల్లరకొట్టు వ్యాపారం చేయిస్తావా అని మామ రామవరపు నెహేమియాపై అల్లుడు తోట నాగశేషు దాడి చేశాడు. భార్య తోట వాణి అడ్డు రావడంతో ఆమెను కూడా దూషించాడు. ఈ ఘటనకు సంబంధించి నాగశేషు తమను కులం పేరుతో దూషించి దాడి చేశాడని ఇనుగుదురుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసుకు సంబంధించి న్యాయమూర్తి విచారణ చేపట్టారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కమ్మగంటి చంద్రశేఖర్ తొమ్మిది మంది సాక్షులను విచారణ చేశారు. నిందితుడు నాగశేషుపై నేరం రుజువు కావడంతో దాడి చేసిన కేసులో రెండు సంవత్సరాలు జైలు శిక్షను న్యాయమూర్తి విధించారు. కులం పేరుతో దూషించిన కేసులో రెండు సెక్షన్ల కింద నమోదైన కేసు ప్రకారం విడివిడిగా ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ. 500 జరిమానా విధించారు. ఈ శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని తీర్పులో పేర్కొన్నారు.

రైతులకు సీఎం జగన్ అండ

- ముందుగానే దివిసీమకు సాగునీరు విడుదల
- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు


దివిసీమకు సాగు, తాగునీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

మోపిదేవివార్పు(మోపిదేవి): ఖరీఫ్ సాగుకు ముందుగానే సాగునీరు అందించి రైతులకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిలిచారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మండల పరిధిలోని మోపిదేవివార్పు అక్విడెక్టు వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి దివిసీమలోని మూడు మండలాలకు ఎమ్మెల్యే సింహాద్రి సాగు, తాగునీటిని శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది జూలై 10న సాగునీరు విడుదల చేయగా.. ఈ సంవత్సరం జూన్ నెలాఖరునే రైతులకు సాగునీరు అందించామని చెప్పారు. ప్రకృతి అనుకూలంగా మారి గంగమ్మ తల్లి ప్రజలను కాపాడాలని కోరారు. సాధారణంగా దివిసీమలోని మూడు మండలాల్లో ఎక్కువగా బీపీటీ సాగు ఆలస్యంగా చేపడతారని, అయినా ప్రభుత్వం ముందుగానే సాగు నీరు అందించిందని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కోడూరు రోడ్డు, ఎదురుమొండి బ్రిడ్జి కూడా త్వరలోనే ప్రారంభిస్తామని స్పష్టంచేశారు. ప్రతిపక్షాలు ముఖ్యమంత్రిపై ఎంత బురదచల్లినా ప్రజలు మరోసారి జగనన్నను సీఎం చేస్తారని, అవనిగడ్డ నియోజకవర్గంలో కూడా వైఎస్సార్ సీపీనే గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో కాలువ చివరి భూములైన దివిసీమకు ఎమ్మెల్యే రమేష్‌బాబు ముందస్తుగా సాగునీరు అందించి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. పాడి పంటలతో రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, పంటలకు మంచి లాభాలు గడించాలని సూచించారు. తొలుత అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్, డెల్టా ఆధునికీకరణ రూపశిల్పి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అవనిగడ్డ జెడ్పీటీసీ లక్ష్మీనారాయణ (లచ్చి), మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి వెంకటేశ్వరరావు, విజయవాడ ఇరిగేషన్ ఈఈ పీవీఆర్ కృష్ణారావు, డీఈ ఆర్. రవికిరణ్, ఏఈఈ కె. జనార్దనరావు, ఏఈలు వెంకటేశ్వరరావు, పి. రవితేజ, పలువురు రైతులు పాల్గొన్నారు.

పార్టీకి ఎప్పుడో దూరం అయిన వారికి ప్రచారం..

వైఎస్సార్ సీపీ తరఫున జెడ్పీటీసీకి పోటీ చేస్తానని ముందుకు వచ్చి వెనుదిరిగిన వ్యక్తి పరుచూరి సుభాష్ చంద్రబోసు గత రెండేళ్లుగా పార్టీకి దూరంగా ఉంటున్నారని ఎమ్మెల్యే రమేష్‌బాబు తెలిపారు. అప్పటి నుంచి టీడీపీకి అనుకూలంగానే కొనసాగుతూ వారికే పనిచేస్తున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండగా అలాంటి వ్యక్తిని టీడీపీలో చేర్చుకుంటున్నట్లు ఆ పార్టీ, వారి పచ్చ మీడియా ప్రచారం చేసుకుంటోందని, దీనికి అంతప్రాధాన్యత అవసరంలేదని ఎమ్మెల్యే రమేష్‌బాబు స్పష్టంచేశారు.

ప్రతి మూడు నెలలకు లోక్ అదాలత్ నిర్వహణ

- సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య
- బెల్‌ను సందర్శించి అధికారులతో సమావేశం


బెల్ అధికారులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి కేవీ రామకృష్ణయ్య

చిలకలపూడి(మచిలీపట్నం): నగరంలోని భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ (బెల్) ను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య శుక్రవారం సందర్శించారు. కంపెనీలో తయారు చేస్తున్న పరికరాలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెల్ అధికారులతో సమావేశమై న్యాయసేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న సేవల వివరాలను వారికి తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఈ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్ కేసులతో పాటు మోటారు వాహన ప్రమాద కేసులు రాజీ చేసుకోవచ్చునన్నారు. తమ సంస్థ ద్వారా పేదలకు, మహిళలకు ప్రత్యేక న్యాయవాదులను ఏర్పాటు చేసి ఉచిత న్యాయ సహాయం అందజేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ టి. రాజు, బెల్ అడిషనల్ జనరల్ మేనేజర్ డి. సహదేవుడు, ఈశ్వరరావు, పి. దుర్గాప్రసాద్, పి. రవికుమార్, కేవీ వెంకటేశ్వరరావు, ఎల్. రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాల్సిందే

మున్సిపల్ కమిషనర్ మహేంద్ర


ఇంటింటి సర్వేలో పాల్గొన్న కమిషనర్ మహేంద్ర తదితరులు

పెడన: జగనన్న సురక్షకు సంబంధించి వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాల్సిందేనని మున్సిపల్ కమిషనర్ బి. మహేంద్ర అన్నారు. కమిషనర్ పట్టణంలోని 11, 12, 13 వార్డుల్లో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం జేసీఎస్ ఇన్‌చార్జి మతీన్‌ఖాన్, వార్డు కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ జగనన్న సురక్షలో భాగంగా 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేయాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం కాబట్టి విద్యార్థులున్న ఇంటిలోని వారికి జనన, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. వలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి వారికి ఏమి అవసరమో అడిగి తెలుసుకోవాలన్నారు. సంక్షేమ ఫలాలు అందిందీ, లేనిది తెలుసుకుని రాకపోతే వారి వివరాలను ప్రత్యేక యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ బండారు మల్లికార్జునరావు, కౌన్సిలర్ తిప్పా నరసమ్మ, వార్డు ఇన్‌చార్జీలు వీర్నాల మాధవరావు, పండు, సచివాలయ కన్వీనర్లు కొట్టు కోటేశ్వరరావు, వాస ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలి

బందరు డీఎస్పీ మాధవరెడ్డి


ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న డీఎస్పీ మాధవరెడ్డి

మచిలీపట్నంటౌన్: యువకులు, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని బందరు డీఎస్పీ వై. మాధవరెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలతో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన కార్యక్రమం నగరంలోని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజీ, ఆర్కే జూనియర్ కాలేజీల్లో శుక్రవారం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే వారి భవిష్యత్తు విజయాలతో కొనసాగుతుందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. విద్యార్థులు ఎన్నో లక్ష్యాలను నిర్దేశించుకుని చదువుతుంటారని, అయితే కొంత మంది మాదకద్రవ్యాల బారినపడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. దీంతో తల్లి దండ్రులు వారి పిల్లలపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేస్తున్నారన్నారు. విద్యార్థులు రహదారుల్లో ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రకారం ప్రయాణించాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. కార్యక్రమంలో చిలకలపూడి, ఆర్‌పేట సీఐలు రాజశేఖర్, రవికుమార్, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అత్తరు సాహెబ్ సేవలు చిరస్మరణీయం



మచిలీపట్నంటౌన్: కామ్రేడ్ సయ్యద్ అబ్దుల్లా (అత్తరు సాహెబ్) సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. కోనేరు సెంటర్ సమీపంలోని క్లాత్‌బజారులో అత్తరు సాహెబ్ స్మారక స్థూపం వద్ద ఆయన వర్ధంతి కార్యక్రమం సీపీఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఆ పార్టీ నాయకుడు జన్ను జగన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆంధ్ర జాతీయ కళాశాల సమీపంలో నివసించే నిరుపేద అరుంధతీ పుత్రులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అత్తరు సాహెబ్ పేదలకు చేసిన సేవలను, కంటి వైద్యాన్ని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మచిలీపట్నంటౌన్: విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఈఈ ఎం. భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొడుగుపేట, విజయవాడ రోడ్డు, చెమ్మనగిరిపేట, వైఎస్సార్ కాలనీ, బందరుకోట, గరాలదిబ్బ, గిలకలదిండి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని చెప్పారు.

విద్యుత్ భారాలు ఉపసంహరించుకోవాలి

మచిలీపట్నంటౌన్: పేద ప్రజలకు పెనుభారంగా మారిన విద్యుత్ చార్జీలను ఉప సంహరించుకోవాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. నగరంలోని పంపుల చెరువు సమీపంలోని విద్యుత్ ఈఈ కార్యాలయం వద్ద శుక్రవారం వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సీపీఐ జిల్లా నాయకుడు మోదుమూడి రామారావు మాట్లాడుతూ విద్యుత్ బిల్లులో పలు రకాల చార్జీలను కలిపి ప్రజలను ఇబ్బందుల పాలు చేయడం సరికాదన్నారు. సీపీఎం, సీపీఐ నాయకులు సీహెచ్ రాజేష్, వై. ఈశ్వరరావు, సీహెచ్ జయరావు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నివాసాలకు సమీపంలో ఆక్వా చెరువులు తవ్వవద్దు

ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్



కృత్తివెన్ను: నివాసాలకు సమీపంలో చేపలు, రొయ్యల సాగు కోసం చెరువులను తవ్వడం చట్టరీత్యా నేరమని ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని సీతనపల్లి దళితవాడ సమీపంలో జరుగుతున్న చెరువు తవ్వకాలను ఆయన పరిశీలించారు. దీనిపై ఆయన రెవెన్యూ అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నివాసాలకు సమీపంలో చెరువు తవ్వకాలకు అనుమతులు ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై తాను కలెక్టర్‌తో మాట్లాడతానని, చెరువు తవ్వకాలను వెంటనే నిలుపుదల చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకోటేశ్వరరావు, ఎస్‌ఐ గణేష్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవికి సారె సమర్పణ



భావదేవరపల్లి(నాగాయలంక): ఆషాఢమాసంను పురస్కరించుకుని గ్రామంలోని అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆషాఢ సారె పూజలు నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధి నుంచి ఊరేగింపుగా సారె పళ్లాలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయంలో అర్చకుడు శ్రీహరి బ్రహ్మత్వంలో ఆషాఢ సారె పూజలు జరిపారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పూషడపు నిరంజనరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలికపై ముఠా కూలి అసభ్య ప్రవర్తన

పోక్సో కేసు నమోదు

కోనేరుసెంటర్: బాలిక పట్ల ఓ ముఠా కూలి అసభ్యంగా ప్రవర్తించాడు. ఆగ్రహించిన స్థానికులు అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన మచిలీపట్నంలోని జెడ్పీ సెంటర్‌కు సమీపంలో గురువారం రాత్రి జరిగింది. చిలకలపూడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జెడ్పీ సెంటర్‌కు చెందిన బండిరెడ్డి నాగమల్లేశ్వరరావు ముఠా పని చేస్తుంటాడు. గురువారం రాత్రి పూటుగా మద్యం సేవించి రోడ్డుపై తిరుగుతున్నాడు. బాలిక (12) దుకాణానికి వెళ్లేందుకు ఇంట నుంచి బయటికి రాగా సాంబశివరావు బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని బాలిక తల్లితండ్రులకు చెప్పింది. కుటుంబ సభ్యులు, స్థానికులు నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు సాంబశివరావుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

ఆటో డ్రైవర్లకు యూనిఫాం క్లాత్ అందజేత



చల్లపల్లి: కోవిడ్ తర్వాత లయనిజం పంథా పూర్తిగా మార్చేశామని, సమాజంలో పేదల అవసరాలు గుర్తించి సహాయం అందిస్తున్నామని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ దామెర్ల శ్రీశాంతి అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటరులో గవర్నర్ దామెర్ల శ్రీశాంతి, మెహెర్ పెయింట్స్ నిర్వాహకులు బొప్పన శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీఆర్‌కే నగర్ ఆధ్వర్యంలో రేపల్లె, పెద్ద కళ్లేపల్లి ఆటో డ్రైవర్లు 90 మందికి యూనిఫాం క్లాత్‌ను అందచేశారు. సీఐ బి.భీమేశ్వర రవికుమార్, ఎస్‌ఐ సీహెచ్ చినబాబు, క్లబ్ అధ్యక్షులు ఏఎల్ఆర్‌కే ప్రసాద్, లయన్స్ పెద్దలు పాల్గొన్నారు.

పోలీసులకు రైతుల సన్మానం

వక్కలగడ్డ(చల్లపల్లి): అంతర్రాష్ట్ర మోటారు దొంగల ముఠా గుట్టు రట్టు చేసి మూడు జిల్లాల రైతులకు చెందిన 72 మోటార్లు రికవరీ చేసి తమకు అందించిన పోలీసులను రైతులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక పీఏసీఎస్ ప్రాంగణంలో చల్లపల్లి సీఐ బి.భీమేశ్వర రవికుమార్, ఎస్‌ఐ సీహెచ్ చినబాబులతో పాటు సహకరించిన పోలీస్ సిబ్బందికి, దొంగలు వినియోగించిన కారు గురించి సమాచారం అందించిన గ్రామ యువకుడికి రైతులు సన్మానించారు. వక్కలగడ్డ పీఏసీఎస్ చైర్మన్ హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లు వల్లూరు ఉమా, యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, గుత్తికొండ రాము, పురిటిగడ్డ పీఏసీఎస్ చైర్మన్ యార్లగడ్డ సత్యాంజనేయ ప్రసాద్, రైతు ప్రముఖులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో సాగు సంబరం



కోడూరు మండలం వి. కొత్తపాలెంలో అర్ధరాత్రి 12.40 గంటలకు పొలానికి సాగునీరు పెట్టుకుంటున్న ఈ రైతు ఫొటో 2015 అక్టోబర్ 24వ తేదీన తీసింది. గత చంద్రబాబు ప్రభుత్వంలో సాగునీటి కోసం రైతులు పడిన ఇబ్బందులకు ఈ ఫొటో సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. ఆ నాడు వరి సాగుకు ఆయిల్ ఇంజిన్లే దిక్కు. ఇంజిన్ లేనిదే సాగుచేయలేని పరిస్థితి. నాట్లు వేసేందుకు, వేసిన నారు మొక్కలను బతికించుకునేందుకు సాగునీటి కోసం రైతులు అర్ధరాత్రిళ్లు పొలాల వెంట పడిగాపులు పడాల్సి వచ్చేది. ఈ క్రమంలో చాలా మంది రైతులు విష సర్పాలు, విష పురుగుల భారిన పడి ఆస్పత్రుల పాలైన ఘటనలు ఉన్నాయి. మొక్కజొన్న పంటకు సాగునీరందించాలని చంద్రబాబు పాలనలో అవనిగడ్డలో రైతులు ధర్నా చేశారు. తుంగలవారిపాలెంకు చెందిన రైతు గోరుముచ్చు శ్రీను పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నా ఆ నాటి పాలకులు స్పందించలేదు.

- చంద్రబాబు హయాంలో రైతులకు అన్నీ కష్టాలే
- నాడు సాగునీటి కోసం అర్ధరాత్రిళ్లు పొలాల్లో పడిగాపులు
- రైతుల ధర్నాలు, ఆందోళనలను పట్టించుకోని నాటి పాలకులు
- జగన్ పాలనలో ఆర్బీకేలతో అన్ని సేవలు అందుబాటులోకి
- వివిధ పథకాలతో అన్నదాతలకు వెన్నుదన్ను





సాగునీటి కోసం విశ్వనాథపల్లిలో అర్ధరాత్రి పొలం గట్టున దోమతెర వేసుకుని రైతుల జాగారం (ఫైల్): కొత్తపేటలో రైతు భరోసా కేంద్రం

అవనిగడ్డ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో దివిసీమలో రైతులకు పుష్కలంగా సాగునీరందింది. ఎక్కడా సాగునీటి ఇబ్బంది అనే మాటే వినబడలేదు. పండించిన పంటకు మద్దతు ధరకు మించి ధర రావడంతో రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. సాగునీటి ఇబ్బందులు, సాగు ఖర్చులు పెరిగిపోవడం, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల గత చంద్రబాబు పాలనలో దివిసీమలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయం. ఈ కారణంగా చాలా మంది రైతులు సాగుకు స్వస్తి చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు సరఫరా, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఆసరా వంటి కార్యక్రమాల ద్వారా రైతులు మళ్లీ వ్యవసాయం వైపు మొగ్గు చూపేలా చేశారు.

2,920 మంది రైతులకు రూ.6.27 కోట్లు జమ..

అవనిగడ్డ మండలంలో రైతు భరోసా పథకం ద్వారా మూడు విడతల్లో రూ.4.67 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేశారు. 2020–21లో 2,816 మంది రైతులకు రూ.1.54 కోట్లు జమ చేయగా, 2021–22లో 2,832 మంది రైతులకు రూ.1.55 కోట్లు, 2022–23లో 2,848 మంది రైతులకు 1.56 కోట్లు జమ చేయగా, 2023–24కు 2,920 మంది రైతులకు రూ.1.60 కోట్లు జమ చేయనున్నారు.

రూ.2.18 కోట్లతో పది ఆర్బీకేల నిర్మాణం

సాగుకు సంబంధించి రైతులకు అన్ని విధాలా సహాయ పడేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. నూతన భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.21.80 లక్షల నిధులు కేటాయించారు. అవనిగడ్డ మండలంలో కొత్తపేట, దక్షిణ చిరువోలులంక రైతు భరోసా కేంద్రాలు పూర్తికాగా, మరో 8 చోట్ల నిర్మాణ దశలో ఉన్నాయి.

రూ.10 ట్రాక్టర్లకు రూ.30 లక్షల సబ్సిడీ..

అవనిగడ్డ మండలంలో గత రెండేళ్లలో రైతులకు 10 ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఐదుగురు రైతులు ఒక గ్రూపుగా ఏర్పడితే వారికి రూ.6 లక్షల విలువగల ట్రాక్టర్‌కి రూ.3 లక్షల సబ్సిడీ అందించారు. గత ఏడాది ఐదు గ్రూపులకు ఐదు ట్రాక్టర్లు, ఈ ఏడాది మరో ఐదు గ్రూపులకు ఐదు ట్రాక్టర్లు అందించారు. వీటి ద్వారా 50 మంది రైతులకు రూ.30 లక్షలు సబ్సిడీ లభించింది. వీటితో పాటు ప్రతి సంవత్సరం ఐదు టన్నుల వరి విత్తనాలు సబ్సిడీపై అందిస్తున్నారు. పది ఆర్బీకేల పరిధిలో 270 మట్టి నమూనాలను సేకరించి రైతులకు సాగులో ఎరువులు, పురుగు మందుల వాడకంలో సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

సాగు ఇబ్బందులు లేవు



గతంలో సరిగా సాగునీరందక ఇంజిన్ల ద్వారా సాగు చేయాల్సి వచ్చేది. దీనివల్ల ఖర్చులు ఎక్కువ అయ్యేవి. పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర ఉండేది కాదు. ఈ నాలుగేళ్లలో సాగునీటి కోసం ఇబ్బంది పడిన దాఖలాలు ఎక్కడా కనబడలేదు.

– రేపల్లె వెంకట కృష్ణారావు, రైతు, అశ్వరావుపాలెం

రైతు భరోసా ద్వారా ఆసరా



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న రైతు భరోసా పథకం రైతులకు ఆసరా నిలుస్తోంది. గతంలో వరి విత్తనాలు, కాంప్లెక్స్ ఎరువుల కోసం పడిగాపులు పడాల్సి వచ్చేది. నేడు రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామాల్లోనే ఇస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర బాగుంది.

– కటికల మురళీమోహన్, రైతు అశ్వరావుపాలెం

సంక్షేమ పథకాలతో మెరుగైన జీవన ప్రమాణాలు

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

లక్ష్మీపురం(చల్లపల్లి): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు గ్రామంలోని 250 ఇళ్లకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి ఇంకొల్లు శేషగిరిరావు, సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, తుమ్మల వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు కొల్లూరి కోటేశ్వరరావు, వల్లూరు ఉమా, గొరిపర్తి సురేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్లు శీరం వెంకట సత్యనారాయణ, అరజా శివశంకర్, పాగోలు నాగ సీతా రామారావు, నాయకులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

కోనేరుసెంటర్: మహిళ అదృశ్యంపై చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మచిలీపట్నం ఈడేపల్లికి చెందిన కోలపల్లి సాంబశివరావు, శిరీష దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సాంబశివరావు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. జూన్ 22వ తేదీన శిరీష ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. భర్త బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీశాడు. అయినా ఆచూకీ లభించలేదు. భర్త సాంబశివరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అందరికీ మేలు జరిగేలా పాలన

- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- విభిన్న ప్రతిభావంతులకు త్రీ వీలర్స్ వాహనాలు అందజేత



విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల స్కూటీని అందిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి, కడవకొల్లు

అవనిగడ్డ: ప్రజలందరికీ మేలు జరిగేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. నియోజకవర్గంలోని 11 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.11.33 లక్షల విలువగల మూడు చక్రాల స్కూటీలను శుక్రవారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను ప్రతిఒక్కరూ ఆదరించి ప్రోత్సహించాలన్నారు. ఎలాంటి సిఫార్సులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటికే సంక్షేమ పథకాలు అందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ వాహనాలను ఉచితంగా అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.

అనంతరం తాము తీసుకున్న వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, వైఎస్సార్ సీపీ యువనేత సింహాద్రి వికాస్, ఏపీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముంతాజ్ పఠాన్, విభిన్న ప్రతిభా వంతుల శాఖ కృష్ణా జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వి. కామరాజు, ఎంపీపీ తుంగల సుమతీ దేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

నేటి నుంచి నగరంలో జగనన్న సురక్ష



సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ చంద్రయ్య

మచిలీపట్నంటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం నగరంలోని 1, 2, 3 డివిజన్లలో శనివారం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. డివిజన్‌లోని ప్రజలకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు సన్నాహాలు చేశారు. నగరంలోని ఈడేపల్లి–1, మాచవరం, వలందపాలెంలలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు అధికారులు మూడు బృందాలుగా వెళ్లి అక్కడి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించనున్నారు. మిగిలిన డివిజన్లలో ఈ నెల 4, 7, 13, 18, 22, 27 తేదీల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి, వలంటీర్లకు అవగాహన కల్పించేందుకు కమిషనర్ జి. చంద్రయ్య నగరంలోని ఒకటో డివిజన్ సచివాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించారు. నగరంలో ఏడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

అవగాహన సమావేశాలు..

బంటుమిల్లి: మండల పరిధిలోని సచివాలయాల్లో శనివారం నుంచి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సమావేశాలు నిర్వహిస్తామని ఎంపీడీఓ జె. స్వర్ణభారతి తెలిపారు. కార్యక్రమం విజయవంతం కోసం ఎంపీడీఓ, తాహసీల్దార్ ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. శనివారం నుండి 28వ తేదీ వరకు నిర్వహించనున్న సమావేశాల షెడ్యూల్‌ను వివరించారు. మొదటి రోజు శనివారం జరిగే ముంజులూరు, అర్తమూరు సమావేశాల్లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు.

'జగనన్న సురక్ష' షెడ్యూల్..

నాగాయలంక: మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. కార్యక్రమం పర్యవేక్షణకు రెండు బృందాలు పనిచేస్తాయన్నారు. శనివారం మర్రిపాలెం, రేమాలవారిపాలెం సచివాలయాల వద్ద జగన్న సురక్ష ప్రారంభం అవుతుందన్నారు. 5వ తేదీన గణపేశ్వరం, గుల్లలమోద, 7న సొర్లగొంది, పర్రచివర, 12న తలగడదీవి, కమ్మనమోలు, 14న భావదేవరపల్లి, నంగేగడ్డ, 19న ఏటిమొగ, సంగమేశ్వరం, 21న నాచుగుంట, ఎదురుమొండి, 26న నాగాయలంక–1, నాగాయలంక–2 సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను కచ్చితంగా అమలు చేయాలి

ఇన్‌చార్జి కలెక్టర్ అపరాజితసింగ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఇన్‌చార్జి కలెక్టర్ అపరాజితసింగ్, అధికారులు

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను లక్ష్యం మేరకు సాధించాలని ఇన్‌చార్జి కలెక్టర్ అపరాజితసింగ్ అన్నారు. సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, రీ–సర్వే, ఇళ్ల నిర్మాణాలు తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా ప్రగతిని వివరించిన అనంతరం అపరాజితసింగ్ అధికారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం ప్రజలతో మాట్లాడి వారికి ఉన్న అనారోగ్య లక్షణాలను గుర్తించాలన్నారు. వైద్య పరీక్షలు చేసిన అనంతరం అవసరమైన మందులు అందజేయాలని చెప్పారు. శనివారం నుంచి జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం నియోజకవర్గ, మండల ప్రత్యేకాధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి ప్రజలకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో జగనన్న లే అవుట్లలో లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలన్నారు. లే అవుట్లకు సంబంధించి అప్రోచ్ రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించకుండా లబ్ధిదారులకు అన్ని వసతులు కల్పించాలన్నారు. ఇటీవల గన్నవరం నియోజకవర్గం కేసరపల్లి లే అవుట్‌కు సంబంధించి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వారికి నాణ్యమైన, శాశ్వతమైన పరిష్కారం చూపాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎంహెచ్‌వో డాక్టర్ గీతాబాయి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ డి. శివనారాయణరెడ్డి, ఐసీడీఎస్ పీడీ సువర్ణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసరావు, డీసీహెచ్ఎస్ ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు ప్రభుత్వ పథకాలు

పేర్ని కిట్టు



ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తున్న పేర్ని కిట్టు

కోనేరుసెంటర్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నివర్గాలకు ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కిట్టు అన్నారు. మంగినపూడి గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు వివరించారు. గ్రామానికి చెందిన వన్నేంరెడ్డి రత్నకుమారి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో తమ కుటుంబానికి అందిన లబ్ధిని వివరించి ఆనందం వ్యక్తంచేసింది. కిట్టు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏదో విధంగా లబ్ధి చేకూర్చారన్నారు. పేదలు అన్ని విధాలా అభివద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని వివరించారు. మాజీ సర్పంచ్ కూనపురెడ్డి వీరాస్వామి, గ్రామ పెద్దలు, గ్రామ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఉప్పటేరు సముద్రపు కోత ప్రాంతం పరిశీలన

కృత్తివెన్ను: చినగొల్లపాలెం దీవి సముద్రపు కోతకు గురవుతున్న ప్రాంతాన్ని శుక్రవారం డ్రెయినేజీ శాఖ ఉన్నతాధికారులు పరిశీలించారు. డ్రెయినేజీ ఎస్ఈ టీజేహెచ్ ప్రసాద్‌బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఈ. విజయలక్ష్మీ, డీఈ మురళీకృష్ణ సముద్రపు ముఖద్వారం వద్దకు వెళ్లి కోత నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ ఆదేశాలతో కోత ప్రాంతాన్ని పరిశీలించామని అధికారులు వివరించారు. ఎస్ఈ మాట్లాడుతూ సముద్రపు ముఖద్వారం వద్ద ఇసుక మేట వేయడం వల్ల సముద్రం దీవి ప్రాంతాన్ని కోతకు గురవుతుందని, ఈ కోతను నిలువరించేందుకు డ్రెజ్జింగ్ చేయించడంతో పాటు సముద్రపు నీరు దీవి వైపు చొచ్చుకు రాకుండా రివిట్‌మెంట్ నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి పూర్తి స్థాయి నివేదికలను ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు. త్వరలో సర్వే బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించి సర్వే చేస్తారన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెంకట్రాజు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె. బాపూజీ, ఎంపీటీసీ మహాలక్ష్ముడు తదితరులు పాల్గొన్నారు.

పేద పిల్లలకు విద్య మరింత చేరువ

హైనీ విద్యా సంస్థల అధ్యక్షుడు మోజెస్

కోనేరుసెంటర్/మచిలీపట్నం టౌన్: హైనీ అమ్మ ఆశయానికి అనుగుణంగా పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాటలు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హైనీ విద్యా సంస్థల అధ్యక్షుడు లింగం మోజెస్ అన్నారు. శుక్రవారం హైనీ పాఠశాలలో హైనీ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు మదర్ హైనీ ఎంతగానో కృషి చేశారని వివరించారు. అటువంటి సంస్థను ఆమె ఆశయానికి, ఆలోచనకు అనుగుణంగా కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కొంత మంది సోషల్ మీడియాలో సంస్థ పేరు మారుస్తున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. హైనీ సంస్థ పేరు మార్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కార్యదర్శి జాషువా ప్రసన్నకుమార్, కోశాధికారి వైజే గ్లోరియా, కార్యవర్గ సభ్యులు జాన్‌వెస్లీ, వై. స్నేహలత, వైపీ గాబ్రియేల్, గ్లోరియా, బి. రఫూల్‌వైకో, మైఖేల్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను వేధింపులకు గురి చేస్తే చర్యలు తప్పవు

ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం

నాగాయలంక: వృద్ధులను వేధింపులకు గురిచేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ ఎం. సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా నాగాయలంక ఓల్డ్ ఏజ్ హోమ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ నగర్ కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వృద్ధులను వేధింపులకు గురిచేసినా, వారి బాగోగులను వారి పిల్లలు పట్టించుకోకపోయినా సమీప పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని సూచించారు. కోర్టులో కూడా సంబంధిత వేధింపులపై ఫిర్యాదు చేసి చట్టపరంగా తగిన భరణం పొంద వచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా వృద్ధులకు అల్పాహారం అందించారు. వారితో కలిసి మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీసి చట్టాలపై అవగాహన కల్పించారు. ఆశ్రమ నిర్వాహకుడు తలశిల లీలామనోహర్ మాట్లాడుతూ వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం ఆవిర్భావాన్ని వివరించారు. మోతుకూరు వెంకటేశ్వరరావు(విజయవాడ), పోలీస్ సిబ్బంది, అంబేడ్కర్ నగర్ పెద్దలు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగు లాభదాయకం



ఉద్యాన పంటలను పరిశీలిస్తున్న మానస

కోనేరుసెంటర్: ఉద్యాన పంటల సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని మండల ఉద్యాన శాఖాధికారి ఎస్. మానస అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటూ రైతులు ఉద్యాన పంటలను సాగు చేయాలని చెప్పారు. బందరు మండలంలోని ఉద్యాన పంటలను సాగు చేసే పలు గ్రామాలను శుక్రువారం ఆమె సందర్శించారు. రైతులతో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యాన పంటల ప్రోత్సాహానికి సబ్సిడీలు అందజేస్తోందన్నారు. సూక్ష్మసేద్యం ద్వారా డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తోందని చెప్పారు.

బొప్పాయి తోటలకు ఎకరానికి 12,000, మామిడి తోటలకు ఎకరానికి 5,320, జామ పంటకు 11,732, నిమ్మకు 6,402, టిస్యూకల్చర్ అరటికి 16,394లను అందజేస్తోందని వివరించారు. కొబ్బరి సాగుకు పొలంలో గానీ, గట్లపైగాని కనీసం 10 మొక్కలు వేసుకుంటే మొక్కకి రూ. 40 చొప్పున కొబ్బరి అభివృద్ధి బోర్డు ద్వారా రాయితీ ఇస్తారని, కావలసిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రంలోని సిబ్బందిని కలిసి పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. పలు గ్రామాల రైతులు, ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలి

నాగాయితిప్ప(మోపిదేవి): పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలని, ఘర్షణ వాతావరణం ఉండటం మంచిది కాదని డీవైఈఓ సుబ్బారావు అన్నారు. నాగాయితిప్ప ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపీయూపీ)లో ఇటీవల విజిట్‌కు వెళ్లిన ఎంఈఓ, పాఠశాలలోని ఉపాధ్యాయుల మధ్య నెలకొన్న వాద ప్రతివాదనలపై డీవైఈఓ శుక్రవారం విచారణ చేశారు. విచారణ అనంతరం ఆర్‌జేడీ ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించారు. ఉభయుల నుంచి వివరణ తీసుకుని ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఏదైనా పాఠశాలలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని, మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని సూచించారు.